01ATP10F_01ATP10F.qxd 10-05-2023 PM 10:59 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 11 మే 2023 పేజీలు : 04

# 1902 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

## -సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



విలేకరుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎస్‌పి శ్రీనివాసరావు

**అనంతపురం కలెక్టరేట్, మే 10 ప్రభాతవార్త**

అధికారుల్లో జవాబుదారీ తనాన్ని మరింత మెరుగుపరిచి అర్జీదారులకు వేగవంతమైన పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార ్యక్రమాన్ని జిల్లా కలెక్ట్ర్ ఎం.గౌతమి నిర్వహించా రు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రికే చెబుదాం అనే ఆలోచనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అనంతపురం జిల్లాలో స్పందన కార ్యక్రమంలో 26,639 అర్జీలు నమోదవగా 26,160 అర్జీలకు పరిష్కారం చూపడం జరిగిందన్నా రు. వివిధ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో ఎదురయ్యే సమస్యలకు మరింత మెరుగైన, నాణ్యమైన పరిష్కారాలను చూపాలన్నారు. అర్హత వుండి కూడా ఏ కారణం చేతైనా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందకపోయినా, న్యాయం అర్జీదారుని వైపున వున్నా న్యాయం జరగని పక్షంలో ఇప్పటికే ప్రయత్నించినా సత్ఫలితాన్ని ఇవ్వని పరిస్థితుల్లో ఇక నేరుగా జగనన్నకు చెబుదాం టోల్ ఫ్రీ నెంబర్ 1902కి ఫోన్ చేయవచ్చన్నారు. ఆ ఫిర్యాదులను నేరుగా సిఎంఒ పర్యవేక్షణ చేస్తుందన్నారు. సమస్యలకు ముఖ్యమంత్రి స్థాయిలో పరిష్కా రం చూపే దిశగా గొప్ప ఆలోచనతో అడుగులు వేయడం జరిగినందున అధికారులందరూ మరింత జవాబుదారీ తనంతో పనిచేయాల్సి వుందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసేందుకు మండల కేంద్రం, జిల్లా కేంద్రం, రాష్ట్ర సచివాలయం, సిఎంఒలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు పెట్టడం జరిగిందన్నారు. మానిటరింగ్ యూనిట్లలో ప్రతి చోటా అర్జీదారుల సమస్య పరిష్కారాన్ని పర్యవేక్షిస్తారన్నారు. ఇందుకు గాను ప్రతి జిల్లాకు కలెక్టర్ స్థాయి అధికారిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి క్రమం తప్పకుండా జిల్లాల్లో పర్యటించి కలెక్టర్లతో మమేకమై జగనన్నకు చెబుదాం కార్యక్రమం సమర్థంగా అమలయ్యేలా పర్యవేక్షిస్తారన్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు ఉద్యానశాఖ కమీషనర్ ఎస్ఎస్ శ్రీధర్‌ను ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఫిర్యాదులను 24 గంటల నుండి 90 రోజుల్లో నాణ్యతగా పరిష్కరించడం జరిగిందా లేదా పరిశీలిస్తారన్నారు. జిల్లా స్థాయిలో డిస్టిక్ ఆడిట్ టీంలో పిఎబిఆర్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, జెడ్‌పిసిఇఒ భాస్కర్‌రెడ్డిలను నియమించామ న్నారు. ఈ టీం ద్వారా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలిస్తారన్నారు. తద్వారా ఫిర్యాదుల పరిష్కారం ఎంతమేర జరుగుతుందనేది స్పష్టం అవుతుందన్నారు. ఒకవేళ పరిష్కారం కాకుండానే ఫిర్యాదుల ను అధికారులు క్లోజ్ చేసినట్లు అయితే సంబంధిత ఫైల్‌ను పైస్థాయి అధికారి తిరిగి ఓపెన్ చేసేందుకు కూడా డిస్ట్రిక్ట్ ఆడిట్ టీముకు వుంటుందన్నారు. ఫిర్యాదులను గౌరవిస్తూ వైఎస్ఆర్ ఐడి నెంబర్ అర్జీదారులు ప్రయత్నం చేసినా పరిష్కారం కాని సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి గారి దృష్టికే

మిగతా 4 లో







# జగనన్నకు చెబుదాం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతిఫిర్యాదుకు నాణ్యమైన పరిష్కారం

## - జిల్లా ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేక అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు , సమావేశానికి హాజరైన వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 10, ప్రభాతవార్త ప్రతినిధి:**

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం మరింత మెరుగుపడేలా అధికారులు గ్రీవెన్స్‌ను సీరియస్‌గా తీసుకొని పని చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్పందనపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలతో కలసి జగనన్నకు చెబుదాం స్పెషల్ ఆఫీసర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయి ఫిర్యాదులకు మరింత మెరుగైన, సంతృప్తికరమైన పరిష్కారం లభించేలా జగనన ్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని సిఎంఒ కార్యాలయం మానిటర్ చేస్తుందన్నారు. నెలకు కనీసం రెండు సార్లు జిల్లాను విజిట్ చేయడం జరిగుతుందని, కార్యక్రమం అమలుతీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి కావాల్సి న సహకారం అందించడంతో పాటుప్రభుత్వానికి, అధికారులకు మధ్య సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. గ్రీవెన్స్ పరిష్కారంలో అదనంగా ఏమైనా శాంక్షన్స్ కావాలన్నా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురవాలని, రాష్ట్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డఇఒలు, మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఒ, తహశీల్దార్, ఇతర అధికారులు సచివాలయాలను విధిగా తనిఖీ చేయాలన్నారు. సచివాలయాను తప్పనిసరిగా తనిఖీలు చేసి వచ్చిన ప్రతిసారి గ్రీవెన్స్ పై ప్రేత్యక దృష్టి పెట్టాలన్నారు. దీంతో గ్రీవెన్స్ పరిష్కారం మరింత బాగా జరుగుతోందని, ప్రతి పిటిషన్‌కి కాల్ బ్యాక్ ఆప్షన్ ఇచ్చారని, అర్జీదారుడుకి సిఎంఒ కార్యాలయం నుండి మళ్ళీ ఫోన్ వెళుతుందన్నారు. సమస్య పరిష్కారం నాణ్యతగా జరిగిందా? లేదా? సంతృప్తిగా పరిష్కారం అందించారా? లేదా అనేది అడుగుతారన్నారు. పిఎంయు ఉందని, ప్రతి ఒక్క గ్రీవెన్స్ కూడా మానిటరింగ్‌చేయబడుతుందన్నారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలంటేప్రతి ఒక్క గ్రీవెన్స్ కూడా పరిపూర్ణంగా పరిష్కరించాలన్నారు. సిఎంఒ కార్యాలయం నుండి ఫోన్ చేస్తే అర్జీదారుడు సంతృప్తి వ్యక్తం చేసేలా గ్రీవెన్స్‌కు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. నవరత్నాలు, ద్వైవార్షిక నగదు పంపిణీ, పథకాలను సీరియస్‌గా తీసుకోవాలని, గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, సచివాలయాల భవన నిర్మాణాలు, నాడు-నేడ పనులు ఇలా అన్నిరకాల సదుపాయాలను కల్పించామని చెప్పగలగాలని, ఇందు కోసం అందరూ కలసి పనిచేయాలన్నారు. గ్రీవెన్స్‌కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఎలో పెండింగ్ ఉండరాదని, పెండింగ్‌పై ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌ను జిల్లా, డివిజన్, అన్ని మండల కేంద్రాలు, అన్ని ప్రాంతాల్లో ప్రజలకు కనిపించేలా, తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. గత యేడాది కాలంలో 1130 రీ ఓపెన్ కేసులు వచ్చాయని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

### జగనన్నకు చెబుదాంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌లతో కలసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మరింత మెరుగైన,నాణ్యమైన పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్

మిగతా 4 లో









# నమో నారసింహ..!!

- వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని బ్రహ్మరథోత్సవం
- శాస్త్రోక్తంగా జరిగిన బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలు
- వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- నారసింహుని నామస్మరణతో పునీతులైన భక్తజనం
- హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామివార్ల బ్రహ్మరథోత్సవం స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం బహుళ పంచమి బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. ఈనెల 2వ తేది శుద్ధ ద్వాదశి రోజు నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, మంగళహారతి కార్యక్రమాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ముస్తాబుచేసి ఆలయ అర్చకులు ఇతర వేద పండితులు మేళతాళాల నడుమ రథంలో ప్రతిష్ఠించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 5.18 గంటల సమయంలో ఉత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రధానాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయ్‌కుమార్, డివిజినల్ ఇన్‌స్పెక్టర్ రామతులసి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ అశోక్‌కుమార్, తదితరులు వెంటరాగా రథం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మరథాన్ని (ధూళోత్సవం) లాగారు. శ్రీ ఉద్భవలక్ష్మి ఆలయంవద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి తిరిగి యధాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం 25 నిమిషాలపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.చంద్రమౌళి, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, సత్యనారాయణస్వామి, వాసు స్వామి, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు దేవాదాయశాఖ కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభావం చూపని కర్నాటక ఎన్నికలు :**

లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంపై కర్నాటక ఎన్నికల ప్రభావం పడుతుందని అందరూ ఊహించగా అందుకు భిన్నంగా కర్నాటక ప్రాంతం నుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగగా అనేక మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని మరీ తమ ఇంటి ఇలవేల్పైన లక్ష్మినరసింహస్వామి రథోత్సవానికి హాజరైనట్లు తెలుస్తోంది. భక్తులు రథోత్సవాన్ని తిలకించి ప్రధానాలయంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి వారిని, కొండ క్రింద వైపున వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ముడుపులు సమర్పించి, తలనీలాలిచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.

**శ్రీవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు :**

అనంతపురం జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామిను దర్శించుకున్నారు. ఆయన ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలుకగా ప్రధానాలయంలో శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. అర్చకులు ఆయనకు క్షేత్ర విశిష్టతను తెలియజేయగా ఆలయ అధికారులు ఆయనకు శాలువాకప్పి పూలమాలలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయనతోపాటు జిల్లా అదనపులు ఎస్పీలు నాగేంద్రుడు, హనుమంతు, గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప స్వామివారిని

మిగతా 4 లో












## విందు కార్యక్రమానికి హాజరైన మాదినేని


విందు కార్యక్రమంలో పాల్గొన్న మాదినేని ఉమా మహేశ్వరనాయుడు



**కళ్యాణదుర్గం టౌన్, మే 10 ప్రభాతవార్త** : మండలం లోని బట్టువానిపల్లిలో పెద్దమ్మ జాతర సందర్భంగాక్లస్టర్ ఇన్‌చార్జ్ భోగేష్, బొమ్మన్న, వెంకటేష్లు, మోహన్, హరి, వెంకటేష్లు, ఆహ్వానం మేరకు విందు కార్యక్రమానికి హాజరై కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం


కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న శెట్టూరు మండల నాయకులు

**శెట్టూరు, మే 10 ప్రభాతవార్త** : ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మాన్యశ్రీ ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు గురువారం నగరములో జడ్పి హాల్లో ఎమ్మార్పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి వ్యవస్థాపక అధ్యక్షు లు బ్రహ్మయ్య అన్న మాట్లాడు తూ.. ఏబిసిడి వర్గీకరణ కోసం కార్యచరణ ప్రకటించడం జరిగింది. రాష్ట్ర జిల్లా తాలూకా మండల నాయకులు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమ కార్యచరణలో పాల్గొనాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ చిన్నోళ్ల తిరుపాల మాదిగ, గుంతకల్లు భీమిలింగ మాదిగ, అనంతపురం జిల్లా కో కన్వీనర్ సాకే గురుమూర్తి మాదిగ, తాలూకా నాయకులు కృష్ణాపురం, బాబు, శెట్టూరు నారాయణ, శెట్టూరు మండల అధ్యక్షుడు వెట్టి తిప్పేస్వామి, కంబదూరు మండల అధ్యక్షులు గంపల రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, మే 10 ప్రభాత వార్త** : సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని మండలంలోని మొరం పల్లి గ్రానైట్ పరిశ్రమ వద్ద బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు రైతులకు తిరిగి ఇవ్వాలని రైతులతో కలిసి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఉద్యమాలు చేస్తున్నారన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులకు న్యాయం జరగాలని మండలంలోని కోడూరు, శెట్టిపల్లిలో గ్రామసభలను అడ్డుకుని ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం భూముల ధరలు నిర్ణయించాలని రైతుల పక్షాన నిలబడింది సిపిఐ అంటూ కొనియాడారు. కావునా ఈ నెల 13,14,15 తేదీల్లో లేపాక్షిలో జరిగే సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులకు రైతు సంఘం, ఆటో యూనియన్, తదితర సంఘాల నాయకులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు వినోద్‌కుమార్, జిల్లా రైతుసంఘం నాయకుడు గోవింద్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి బాలచంద్ర, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హజ్‌యాత్రికులపై భారం అన్యాయం


తెదేపా రాష్ట్ర ముస్లింమైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫి

**పుట్టపర్తిరూరల్, మే 10, ప్రభాతవార్త** : రాష్ట్రం నుండి 2023 సంవత్సరానికిగాను హజ్ యాత్రకు వెళుతున్న ముస్లిం మైనారిటీలపై ఇతర రాష్ట్రాల కంటే అదనపు భారం మోపడం తీవ్ర అన్యాయమేనని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, జీవితం లో ఒక్కసారైనా హజ్ యాత్రద్వారా మక్కాను సందర్శించాలన్న తలంపుతో ఎంతో మంది ముస్లింలు కలలు కంటుంటారని, అలాంటి హాజీలకు హజ్ యాత్ర కొరకు ఒకొక్కరికి తెలంగాణ ప్రభుత్వం రూ.3,05,173లు, కర్ణాటక రాష్ట్రం 3,03,921లు వసూలు చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రూ.3,88,580లను వసూలు చేస్తున్నారన్నారు. తద్వారా వైకాపా ప్రభుత్వం ఒక్కొక్క హాజీపై రూ.85 వేలకుపైగా అదనపు భారాన్ని మోపుతోందని, ప్రభుత్వం ద్వారా అతితక్కువ ఖర్చుతో హజ్‌యాత్రకు వెళ్ళవచ్చని భావిస్తున్న హాజీలపై ఇంత భారీ మొత్తంలో డబ్బులు అదనంగా వసూలు చేయడం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1800 మంది హాజీలు హజ్‌యాత్రకు వెళుతుండగా వారి వద్ద నుండి ఒక్కొక్కరితో రూ.85 వేల చొప్పున రూ.15.30 కోట్ల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వసూలుచేస్తోందన్నారు. మైనారిటీల పట్ల వివక్ష పాటిస్తున్న ఈ ప్రభుత్వంకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

### తప్పుడు కేసులు పెడితే పరిణామాలు తప్పవు

తెదేపా నాయకులు, కార్యకర్తలపై వైకాపా ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తూ తీవ్రంగా వేధింపులకు గురి చేస్తోందని, ఇలాంటి తప్పుడు కేసులు పెడితే ప్రజల నుండి పరిణామాలు కూడా తప్పవని తెదేపా రాష్ట్ర ముస్లింమైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫి హెచ్చరించారు. మడకశిర పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు బహిరంగ వేలం విషయంలో అధికారులు అవకతవకలకు పాల్పడినారని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు భక్తర్‌ను అరెస్ట్ చేసి అక్రమ కేసు బనాయించారన్నారు. అంతేకాకుండా ఈ నెల 6వ తేదిన ఫ్లెక్సీలు తొలగించిన విషయంలో కూడా భక్తర్‌ను ముద్దాయిగా చూపిస్తూ ఇంకో తప్పుడు కేసు రిజిస్టర్ చూపించారని, ఇలా కేసులు పెట్టుకుంటూ పోతే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు.

## 15వ తేది రుక్మిణి పాండురంగస్వామి రథోత్సవం


ఆలయంలో కొలువైన శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి

**బొమ్మనహాల్, మే 10 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామంలో వెలిసిన శ్రీ రుక్మిణి పాండు రంగ స్వామి రథోత్సవం మే 15వ తేది నిర్వహిం చబడునని ఆలయ పెద్దలు మెట్టు హనుమంతరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో రథోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. పండిరిపుర నుంచి పీఠాధిపతులు వస్తున్నట్లు వారు తెలిపారు. వారి ఆశీస్సులు భక్తులకు ఎంతో అవసరమని అందు కోసం భక్తులు రథోత్సవంలో పాల్గొని వారి ఆశీస్సులు పొందాలని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. అనంతరం శ్రీసదుర్గురు మహరాజ్ వారి చేతులు మీదుగా 15వ తేది ఉదయం 6 గంటల నుంచి గంగపూజ, నవగ్రహ కాంతిపూజ, అభిషేకం, హోమం, వివిధ కార్యక్రమాలు నిర్వహించిన నూతన అన్నక్షేత భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలోగల భక్తులు శ్రీరుక్మిణి పాండు రంగస్వామి తులసి మాల ధరించి వారి కృపతో మద్యం సేవించే వారిని మాన్పించి లక్షలాది మంది ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ వరం అందరికీ వర్తిస్తుందని, భక్తులు భారీగా తరలి వచ్చి సహకరించాలని వారు కోరారు.

## పావగడలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్


వెంకటమ్మనహళ్లిలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

**పావగడ, మే 10 ప్రభాతవార్త** : కర్నాటక రాష్ట్రంలో బుధవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పావగడ నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగి సింది. నియోజకవ ర్గంలో 5 గంటల సమయానికి 77.8శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి దాదాపు 82 నుంచి 83 శాతం పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు పోలింగ్ అధికారులు తెలిపారు. పోలింగ్ సందర్భంగా తాలూకాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## నివాళులు అర్పిస్తున్న సామాజిక వేత్త గడ్డం రాజగోపాల్


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**ధర్మవరం,మే 10,ప్రభాతవార్త:** ముదిగుబ్బ మండలం మద్దన్నగారి పల్లి గ్రామానికి చెందిన పొట్టిపాటి రామకృష్ణ భార్య పొట్టిపాటి లక్ష్మీదేవి (మాజి ఎంపిటిసి)అనారోగ్య సమస్యతో హఠత్మరణం చెందడం బాధాకరమని అయన వాచారం వ్యక్తం చేశారు.ధర్మవరం నియోజకవర్గంకు చెందిన సామాజిక వేత్త గడ్డం రాజగోపాల్ ఆమే భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులరు పరామర్శింయారు.

## నేడు టీడీపీ కార్యకర్తల సమావేశం

**అమరాపురం,మే 10,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం మధ్యస్థం 2 గంటలకు మాజీ జడ్పిటీసీ నరసింహమూర్తి ఇంటి ఆవరనంలో ఏర్పాటు చేసినట్లు ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల కన్వీనర్ గణేష్,ప్రధానకార్యదర్శి జయరామ్,టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్‌లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డక్టర్ శ్రీనివాస మూర్తి తదితరులు విచ్చేస్తున్నట్లు మండలంలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు అనుబంధ శాఖల నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

## ఆరవ తరగతి ప్రవేశానికి ఈ నెల 25 లోపు ధరఖాస్తు చేసుకోండి

**ధర్మవరం,మే 10,ప్రభాతవార్త:** పట్టణం సమీపంలో గల కట్టు కింద పల్లి వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు ఆరో తరగతి ప్రవేశానికి ఈ నెల 25లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపిల్ పద్మశ్రీ తెలిపారు.గడువు దాటిన తర్వాత ఎస్సీ.ఎస్టీలకు 75 రూపాయలు ఓసీ,బీసీ లకు 150 రూపాయలు రుసుముతో జూన్ 11వ తారీకు వరకు అప్లై చెసుకోవాడానికి అవకాశం ఉందని ,దీనిని అందరు సద్వినాయోగం చేసుకోవాలని ప్రిన్సిపిల్ పద్మశ్రీ తెలిపారు

## ఆర్.డి.టికి తన మొదటి జీతాన్ని ఆర్థిక సహాయం చేసిన ట్రైనీ డిఎస్పి సాకే మహేందర్


ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దృశ్యం

**ధర్మవరం,మే 10,ప్రభాతవార్త:** సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన సాకే మహేందర్ ప్రస్తుతం డిఎస్పిగా ట్రైనింగ్ చెస్తున్నారు.పేత ప్రజల సహాయార్థం తన మొదటి జీతాన్ని 50వేల రూపాయలు ఆర్.డి.టి.ట్రన్స్ కు రిసోర్స్ మొబిలైజేషన్ డైరెక్టర్ సాగర మూర్తి,రిసోర్స్ మొబిలైజేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగప్ప వారికి సాకే మహేంద్ర తండ్రి మాజి కౌన్సిలర్ సాకే చిన్నక్రిష్ణ ద్వారా 50వేల చెక్కును సాకే మహేందర్ అందజేశారు.

# బళ్లారి జిల్లాలో శాంతియుత పోలింగ్

- 70 శాతం పోలింగ్ నమోదు... ఉత్సాహంగా పాల్గొన్న యువ ఓటర్లు.... మండుటెండలోనూ పోలింగ్‌లో పాల్గొన్న వృద్ధులు



బళ్లారిలో ఓటుహక్కు వినియోగించుకున్న అభ్యర్థులు నారా భరత్‌రెడ్డి, గాలి లక్ష్మిఅరుణ, బి.నాగేంద్ర, బి.శ్రీరాములు మీడియా ముందు ప్రదర్శిస్తున్న దృశ్యం

**బళ్లారి, మే10, ప్రభాతవార్త ;** జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం జరిగిన విధానసభ సార్వత్రిక ఎన్నికల్లో సాయంత్రం 6 గంటల వరకు 70 శాతం మేరకు పోలింగ్ నమోదైనట్లు సమాచారం. పోలింగ్ మొత్తం ప్రశాంతంగా జరిగింది. స్వల్ప ఘటనలు మినహా ఎక్కడా శాంతిభద్రతలకు భంగం కలగలేదని, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి తెలిపారు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా, తొలుత చురుగ్గా మొదలైన మధ్యాహ్నం మందకొడిగా సాగిన పోలింగ్ సరళి సాయంత్రం 4 గంటల నుంచి తిరిగి పుంజుకుంది. నగరంలో మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో నిలబడి ఓటు వేసేందుకు వేచి చూడడం కనిపించింది. జిల్లాలోని గ్రామీణపరిధిలో 676 పోలింగ్ కేంద్రాలు, నగర, పట్టణ ప్రాంతాల్లో 515 పోలింగ్ కేంద్రాలతో పాటు మొత్తం 1222 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. బళ్లారి సిటీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డి, కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ, బీజేపీ అభ్యర్థి గాలి సోమశేఖర్‌రెడ్డిలు తమతమ పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే గ్రామీణ క్షేత్రం బీజేపీ అభ్యర్థి బి.శ్రీరాములు, కాంగ్రెస్ అభ్యర్థి బి.నాగేంద్రలు కూడా తమ వార్డుల్లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈసారి 30 వేలకు పైగా యువ ఓటర్లు తొలిసారిగా పోలింగ్‌లో పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకోవడం విశేషం. గాలి సోమశేఖర్‌రెడ్డి తన సతీమణి విజయమ్మ, కుమారులు శ్రవణ్‌కుమార్, సందీప్‌కుమార్‌లతో కలిసి హవంబావి ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అలాగే కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ హవంబావి ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో కుమార్తె బ్రాహ్మణితో కలిసి ఓటు వేయగా, కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డి తన భార్యతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంజీవరాయనికోటలో బీజేపీ-కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ

- ఒకరికి గాయాలు... పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బి.నాగేంద్ర, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌లు


సంజీవరాయనికోట పోలింగ్ కేంద్రంలో జరిగిన కార్యకర్తల దాడి నేపథ్యంలో సందర్శించి పరిశీలన జరుపుతున్న జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్, రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్రలు

**బళ్లారి, మే10, ప్రభాతవార్త ;** తాలూకాలోని సంజీవరాయ నికోటలో ఓటర్లకు పోలింగ్ కేంద్రం ముందు తమ పార్టీకే ఓటు వేయాలని హుకుం చేస్తున్న సందర్భంలో బీజేపీ-కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగి, ఘర్షణకు దారి తీయడంతో పరస్పరం కార్యకర్తలు తలపడిన ఘటన జరిగింది. ఈ సందర్భంలో ఓ కాంగ్రెస్ కార్యకర్త గాయపడడంతో చికిత్సకై గ్రామస్తులు అతడిని ఆస్పత్రికి తరలించారు. స్థానిక బీజేపీ నాయకుడు సోమన్నగౌడ, హేమన్న తదితర మద్దతు దారులు కాంగ్రెస్‌కు చెందిన ఉమేష్‌గౌడ, అతడి మద్దతుదారులపై దాడికిదిగి రాయితో కొట్టగా, తలకు గాయమై రక్తస్రావమైనట్లు, అనంతరం బందోబస్తులో ఉన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువ ర్గాలను పోలింగ్ కేంద్రం వద్ద నుంచి దూరంగా పంపివేశారు. ఘటనా విషయాన్ని తెలుసుకుని హుటాహుటిన పోలింగ్ కేంద్రానికి జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి బి.నాగేంద్రలు సందర్శించి ఘటనకు దారి తీసిన పరిస్థితిపై ఆరా తీశారు. సంబంధిత బీజేపీ కార్యకర్తలపై చర్య తీసుకోవాలని ఎస్పీ రంజిత్‌కుమార్‌కు ఎమ్మెల్యే నాగేంద్ర తెలిపారు. అయితే పోలింగ్ ప్రక్రియ ఈ కేంద్రంలో కొనసాగింది.

## మరిమాకుల పల్లిలో వైద్య శిభిరం

**తాడిమర్రి, మే 10 ప్రభాతవార్త** మండలంలోని మరిమాకులపల్లి గ్రామంలో బుధవారం వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిమర్రి ప్రభుత్వ వైద్యాధికారి జ్యోతిర్మయి, సిబ్బందిలు వైద్య పరీక్షలు నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలంతా నీటి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అనవసరంగా ఎండకు తిరగరాదని ప్రజలకు ఆమె తెలిపారు. అలాగే వైద్యాధికారి ఆప్తాలమిక్ అసిస్టెంట్ సికిందర్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం కింద వృద్దులకు కంటి చూపు సరిగా లేనివారికి ఈ సందర్భంగా 30 మందిని పరీక్షించారు. ఇందులో ఆరు మందికి అత్యవసరంగా కంటి ఆపరేషన్ చేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## " ఇదేం ఖర్మ రాష్ట్రానికి"


రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

**కొత్తచెరువు, మే 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభు త్వం యొక్క వైఫల్యాలను ఎండగడుతూ మండల కేంద్రమైన కొత్తచెరువులోని కమ్మపాళ్యంలో మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు తెదేపా నాయకులు " రాష్ట్రానికి ఇదేం ఖర్మ" కార్య క్రమంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్మపాళ్యంలో త్రాగునీటి సమస్య, డ్రైనేజీ, విద్యుత్ కొరత, విద్యుత్‌చార్జీలను పెంచడం పట్ల ప్రభ్యుంపై ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోందన్నారు. అలాగే ఇక్కడ రేషన్ షాపుకు 1100 మంది లబ్ధిదారులు ఉండడంతోపాటు బిసికాలనీవాసులు సైతం ఇక్కడకువచ్చి రేషన్ తీసుకెళుతున్నారని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఒక నూతన చౌకధాన్యపు డిపోను ఏర్పాటు చేయాలని కోరడంజరిగిందన్నారు. అలాగే స్టోర్‌లలో బియ్యం సరిగా ఇవ్వడం లేదని 9261292612 నెంబర్‌కు 80 మిస్డ్ కాల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే 2024లో తెదేపాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఒలిపి శ్రీనివసాఉలు, రిటైర్డ్ టీచర్ నాగేంద్ర ప్రసాద్, శ్రీనివాస చౌదరి, నాగరాజు, కుంచపు వెంకటేష్, గోరంట్ల వెంకటేస్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## వసతి దీవెన కోసం విద్యార్థులు ఎదురు చూపు

**తాడిమర్రి, మే 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ప్రకటించిన వసతి దీవెన మొత్తాలను తమ ఖాతాల్లోకి పడకపోవడంతో విద్యార్తులు, తల్లిదండ్రులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జిల్లా పర్యటనకు గత నెల 26న నార్పలకు వచ్చి బటన్ నొక్కడం జరిగింది. బటన్ నొక్కి15 రోజులైనా తమ ఖాతాల్లోకి డబ్బులు జమా కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా వసతి దీవెన డబ్బులు తమ ఖాతాల్లోకి వస్తే ఆ మొత్తాలను డ్రా చేసి హాస్టళ్లకు చెల్లిస్తామని విద్యార్థులు తెలిపారు.

## పోలీసులతో కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం


కాంగ్రెస్ కార్యకర్తల్ని బెదిరిస్తున్న పోలీసుల తీరుపై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకుడు ఆంజనేయులు

**బళ్లారి, మే10, ప్రభాతవార్త ;** నగరంలోని 15, 16వ బూత్‌లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో పోలీసులు కేఆర్‌పీపీ, బీజేపీ పార్టీల వారికి మద్దతునిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ఓటర్‌లను అనవసరంగా బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పోలీసులతో వాగ్వాదం జరిపిన ఘటన జరిగింది. కేపీసీసీ ప్రధాన కార్యదర్శి జె.ఎస్.ఆంజనేయులు, వెనకబడినవర్గాల రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రావూరు, మీడియా ఇన్‌చార్జి వెంకటేష్ హెగడే, నగర, జిల్లా సమితి కాంగ్రెస్‌అధ్యక్షుడు బోయపాటి విష్ణు తదితరులు పోలీసుల చర్యను ఖండించారు. ఇది సబబుకాదని, తమ కాంగ్రెస్ కార్యకర్తలపై అనవసరంగా బెదిరింపు చర్యలకు పాల్పడితే పోలింగ్ సరళిని నిలిపివేస్తామని హెచ్చరించారు. అనంతరం కొద్దిసేపటికి పోలీస్ అధికారులు వచ్చి కాంగ్రెస్ నాయకులను శాంతింపజేయడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## కాలితోనే అభ్యర్థుల తలరాత రాసిన దివ్యాంగురాలు లక్ష్మిదేవి


కూడ్లిగిలో చేతులు లేకపోయినా కాలితో ఓటు వేస్తున్న లక్ష్మిదేవి

**బళ్లారి, మే10, ప్రభాతవార్త ;** పుట్టుకతోనే రెండు చేతులు లేని లక్ష్మిదేవి అనే మహిళ తన కాలితోనే సొంత ఊరు గుండుమునుగు పోలింగ్ కేంద్రంలో బుధవారంనాడు ఓటు వేసి కూడ్లిగి విధానసభ క్షేత్రం అభ్యర్థుల తలరాత రాశారు. ప్రజాప్రభుత్వ వ్యవస్థలో ఓటర్లు తమకు సరైన అభ్యర్థిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాల్సి ఉంటుంది. అన్ని అవయవాలు ఉన్న మనుషులు, డబ్బు, మద్యం తదితర కానుకలకు ఆశపడి తమ అమూల్యమైన ఓటు ద్వారా వంచితులవుతున్న వారిని చూస్తున్నాం. అయితే పుట్టుకతో రెండు చేతులు లేకుండా దివ్యాంగురాలిగా జన్మించిన గుండుమునుగు లక్ష్మిదేవి తన రెండు కాళ్లతోనే అన్ని పనులు చేసుకుంటుంది. అలాగే పవిత్రమైన ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆమె కోసం ఎన్నికల అధికారులు ఆమె కాలికి అందుబాటులో ఉండేలా ఈవీఎం యంత్రాన్ని ఉంచడంతో ఆమె తన కాలితోనే ఓటుహక్కు వినియోగించుకున్నారు. మరొకరికి ఆదర్శంగా నిలిచారు.

04ATP10_04ATP10.qxd 10-05-2023 PM 10:59 Page 1



# గ్రామ సచివాలయాలతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట

## - మహిళా పోలీసులతో మహాసైన్యం ఏర్పాటు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి, అడిషనల్ ఎస్పి నాగేంద్రుడు



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మే 10 ప్రభాతవార్త

గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటుతో బాల్య వివాహాలు అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో చక్కని వ్యవస్థను నిర్మించినట్లు అయిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అన్నారు. మహిళా పోలీసుల సహాయంతో నేడు ప్రతి రెండు వేల మంది జనాభా పరిధిలో చీమ చిటుక్కుమన్నా అధికార యంత్రాంగం కనిపెట్ట గలుతోందన్నారు. అంగన్‌వాడీలు, మహిళా పోలీసులు సమన్వయంతో పని చేస్తే బాల్య వివాహాలను సమర్థవంతంగా అడ్డుకోచవచ్చున్నారు. బుధవారం ఉదయం స్థానిక ఎకాలజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కౌమార బాలబాలికల సాధికార మరియు బాల్య వివాహాల నిర్మూలన కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో సామాజిక రుగ్మతలు కాలగర్భంలో కలిసి పోయాయని, వాటి స్థానంలో బాల్య వివాహాలు చేరే సమయం ఆసన్న మైందన్నారు. అంగన్‌వాడీలు, పోలీసు యంత్రాంగం, రెవెన్యూ అధికారులు బాల్య వివాహాలను గుర్తించి అడ్డుకోవడం వరకూ పనికొస్తాయని ప్రజల ఆలోచనలో మార్పు తీసుకరావాలంటే డిఆర్‌డిఎ, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పంచాయతీ వంటి సాధికార సంస్థల ద్వారా కార్యక్రమాలతోనే సాధ్యమన్నారు. ఆడపిల్లలకు పెళ్లి చేయడం అన్ని సమస్యలకు పరిష్కారం అనే ఆలోచన సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి నాగేంద్రుడు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, యూనిసెఫ్ జాతీయ ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీకృష్ణ, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, యూనిసెఫ్ ప్రతినిధులు, సిడిపిఒలు, ఎసిడిపిఒలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవల్లో జాప్యం జరగకుండా చూసుకోండి

## - అధికారులంతా సమిష్టిగా పనిచేయాలి - జిల్లా ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు



సచివాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం



హౌసింగ్ గృహాలను పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు



ఆర్‌బికెలో డిజిటల్ క్యూయోస్క్ మిషన్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

పుట్టపర్తిరూరల్, మే 10, ప్రభాతవార్త

గ్రామ, వార్డు సచివాలయాల్లో 200 రకాల సేవలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని, సేవల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు సూచించారు. బుధవారం పుట్టపర్తి మండలం జగరాజుపల్లి గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రాన్ని, హౌసింగ్ లేఔట్, నాడు-నేడు తదితర అభివృద్ధి పనులను పరిశీలించి గ్రామ సచివాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, జగరాజుపల్లి సర్పంచ్ లక్ష్మినరసమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్క ఫిర్యాదుకు నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలని, అందుకు అధికారు లందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు వివిధ సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రోజూ సాయంత్రం 03:00 గంటల నుండి 05:00 గంటల వరకు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమం చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలకు ఒకేరకమైన పనులు అవసరముండవని, ఒక్కొక్క గ్రామానికి అవసరాలు వేరువేరుగా ఉంటాయని అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అందుబాటులో ఉన్న వనరులతో పారదర్శకతతో తయారు చేయాలని, అందుకు ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని గ్రామాలను అభివృద్ధి చేయవలసి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇందులో భాగంగా జిల్లా ప్రత్యేక అధికారిగా కె.వి.ఎన్.చక్రధర్ బాబు రావడం జరిగిందని జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. రైతుభరోసా కేంద్రాన్ని పరిశీలించి రైతులకు అందిస్తున్న ఉచిత సేవలపై ఆరా తీశారు. నాడు-నేడు పనులు, ఇంటర్మీడి యట్‌అదనపు తరగతుల భవన నిర్మాణాలను పరిశీలించారు. జగనన్న హౌసింగ్ లే ఔట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పుట్టపర్తిలోని ఎనుముపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఒ భాగ్యరేఖ, డిఎంహెచ్‌ఒ ఎస్.వి.కృష్ణారెడ్డి, డిపిఒ విజయ్‌కుమార్, గ్రామ సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో జగనన్న ఉన్నాడు - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడి

తనకల్లు, మే 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని టి.సదుం గ్రామం సచివాలయం పరిధిలోని టి.సదుం, యర్రగుండ్లవారిపల్లి, యర్రచెరువుపల్లి నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో జగనన్న ఉన్నాడన్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు వచ్చిన కొన్ని సమస్యలు సిమెంట్ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేను అడగగా ఎక్కడ అవసరమో ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అదనపు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత ఎలక్ట్రికల్ ఇంజనీర్‌తో మాట్లాడి అవసరమైన చోట పోల్స్ ఏర్పాటు చేసే విధంగా ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నేడు టి.సదుం గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరువవుతున్నాయో తెలుసుకోవడంలో భాగం గా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారాన్ని చూపడం ఎంతో ఆనందకర విషయం అన్నారు. ఆనాడు తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రజల అవసరాలను బట్టి వాటికి అనుగుణంగా ఈనాడు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వ పనిచేస్తున్నదన్నారు. కులం, మతం, వర్గం పార్టీలతో సంబంధం లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారుని ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతున్నదన్నారు. వీటి అన్నింటినీ చూసి ఓర్వలేని పచ్చ పార్టీ, పచ్చ మీడియా జగనన్నపై దుష్ప్రచారం చేస్తున్నారని వీటిని ప్రజలే తిప్పి కొట్టాలన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధం గా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధు నాయక్, ఎంపిడిఓ పూల నరసింహులు, ఈఓఆర్‌డి ఆనందయ్య, ఎలక్ట్రికల్, వైద్య అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ సుజాతమ్మ, భర్త చిన్నపరెడ్డి, ఎంపిటిసి హిమదర్, ఆనంద్‌రెడ్డి, రమణారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, మైనార్టీ నాయకులు బావా ఫక్రుద్దీన్, శ్రీరాములు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ రాందాస్ శయ్యరెడ్డి, చిదానందరెడ్డి, అగ్రిఅడ్వైజర్ చైర్‌పర్సన్ కొండ మల్లికార్జున, అశోక వర్ధన్‌రెడ్డి, తొట్లపల్లి సర్పంచ్ సురేష్‌కుమార్‌రెడ్డి, ముండ్లవారిపల్లి సర్పంచ్ ఎనమల రామచంద్రారెడ్డి, కోటపల్లి సర్పంచ్ మునే నాయక్, తవళం సర్పంచ్ శ్రీనివాసులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కన్వీనర్లు, సబంధిత మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం జగన్ సంకల్పం

## - గతానికి భిన్నంగా అర్బన్‌లో అభివృద్ధి పాలన - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్దిదారులకు సంక్షేమపథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మే 10 ప్రభాతవార్త

అర్హులకు సంక్షమ పథకాలు అర్హత ప్రామాణికంగా అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 6వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ సుజాతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఇదే సందర్భంలో సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టీడీపీ పాలనలో సంక్షమ పథకాలు అందాలంటే టీడీపీ వారు చెప్పిన వారికే అందేవన్నారు. నేడు ముఖ్యమంత్రి వార్డు వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా పారదర్శకంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా మన్ననలు పొందు తున్నార న్నారు. నేడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏ ఇంటి వద్దకు వెళ్లినా ఎవరి ప్రమేయం లేకుండానే తమకు నేరుగా సంక్షేమ పథకాలు అం దుతున్నాయని ఆనందంగా చెబుతున్నారన్నారు.

కేవలం సంక్షేమ పథకాలే కాకుండా అభజ వృద్ధికి కూడా ముఖ్యమంత్రి వెస్ జగన్‌మో హన్‌రెడ్డి అత్యధి కప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగేళ్ల వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి సహకారంతో నేడు అనంతపురం నగరంలో రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఒకవైపు ప్రజలకు మేలు చేస్తూ మరోవైపు నగరాభివృద్ధి చేపడుతూ ప్రజా మన్ననలు పొందుతున్న ఓర్వలేని ప్రతి పక్షనాయులు రోజుకొక కుట్ర చేస్తున్నారన్నారు. విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని విష ప్రచారాలు చేపట్టినా నగర ప్రజలు ఎవరూ నమ్మరని వైసీపీ పాలనను విశ్వసి స్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశ్శారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డ, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, వక్ఫబోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీదేవి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, డివిజన్ కన్వీనర్ యోగి, కార్పోరేటర్లు జయలలిత, లీలావతి, సంపంగి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే



జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, మే 10 ప్రభాతవార్త

కదిరి ఏపిఎస్‌ఆర్టిసి బస్ స్టేషన్ నుంచి హైదరాబాద్‌కు నూతన ఏసి ఇంద్రబస్సు సర్వీసును కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం కదిరి నుంచి హైదరాబాద్‌కు ఏసి బస్సును ప్రారంభించడం సంతోషంగాఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కదిరి డిపో ప్రప్రథమంగా ఆదాయం తీసుకురావడాన్ని గుర్తుచేశారు. రోజురోజుకు ప్రయాణికులు పెరుగుతున్న దృష్ట్యా అదనపు బస్సు సర్వీసును నడపడం కదిరి ప్రాంత వాసులకు ఎంతో సౌకర్యంగాఉందని వీటిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్ర మంలో ఆర్టిసి రీజనల్ మేనేజర్, డిపో మేనేజర్, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రాన్ని అకస్మికంగా తనఖి చేసిన మంత్రి



అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖి చేస్తున్న మంత్రి

కంబదూరు,మే 10,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంగన్ వాడీ సెంటర్-8ను రాష్ట్ర స్త్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆకస్మికంగా తనఖి చేశారు.ఆమే రికిర్డులను పరిశిలించి అక్కడి మౌళిక వసతులు, పిల్లలకు అందిస్తున్న విద్య మరియు గర్భిణి,బాలింతలకు,పిల్లలకు అందిస్తున్న పౌష్టి కాహారం వంటి విషయాలపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి అ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజలు అమేకు ఘన స్వాగతం పలికారు.మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయండి - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, మే 10 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ నిధులతో జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్ బోయ గిరిజమ్మ, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 185 పనులు మంజూరు చేయగా 93 పనులు పూర్తి చేశారని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి అయ్యేలా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఒకవేళ ఆయా పనులు చేపట్టడం క్షేత్ర స్థాయిలో ఏమైనా పనులు ఉంటే వాటిని రద్దు చేసి మరో గ్రామంలో చేపట్టేలా అంచనాలు తయారు చేయాలని సూచించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఐదు మండలాల జడ్పిటిసిల నుంచి చేపట్టాల్సిన పనులకు సంబంధించి అంచనాలు రాలేదని అధికారులు ఆయా మండలాల ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన ఆయా మండలాల్లో కూడా పనులు మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమె అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ అమృత్ రాజ్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 1902 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

**( మొదటి పేజీ తరువాయి )** వస్తాయన్నారు. ఫోన్ చేశాక అర్జీదారునికి యూనిక్ ఐడి నెంబర్ వస్తుందన్నారు. దీనికి యూవర్ సర్వీస్ రిఫరెన్స్ వైఎస్‌ఆర్ ఐడి నెంబర్ అని పేరు పెట్టారన్నారు. వాటిని సిఎంఒ, సిఎస్, డిజిపి పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. అర్జీదారునికి ఉత్తమ పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీదారుని సమస్య పరిష్కారం అయ్యాక వారికి ఫోన్ చేసి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుంటారన్నారు. ముఖ్యమంత్రి సందేశం ఐవిఆర్‌ఎస్ వాయిస్ మెసేజ్ ద్వారా ఫిర్యాదుదారుని మొబైల్‌కు వెళుతుందన్నారు. అర్జీదారునికి జగనన్నకు చెబుదాం ఫోన్ కాల్ కలవని పక్షంలో ఫేస్‌బుక్, ట్విటర్ మరియు ఇంస్ట్రాగ్రాం, వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్జీదారుడు సమస్యను వంద శాతం సంతృప్తి చెందేలా చేయాల్సి వుందన్నారు. ఇందుకు సంబంధించి పోలీసుశాఖలోని స్టేషన్ స్థాయి నుండి సబ్‌డివిజన్ జిల్లా స్థాయిల వరకు అందరికి చైతన్యపర్చడం జరిగిందన్నారు. తమకు ప్రజల నుండి అందే సమస్యలను సంబంధిత శాఖలకు, అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎబిఆర్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి, స్పందన తహశీల్దార్ వాణిశ్రీలు పాల్గొన్నారు.

# నమో నారసింహా..!!

**( మొదటి పేజీ తరువాయి )** దర్శించుకున్న వారిలో ఉన్నారు.

అవాంఛనీయ ఘనటలు జరుగకుండా భారీ పోలీస్ బందోబస్తు :

బ్రహ్మరథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప పర్యవేక్షణలో ఉరవకొండ యుపీఎస్ సీఐ వి.హరినాధ్, రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ఉరవకొండ, విడపనకల్లు వజ్రకరూరు, కూడేరు, గుంతకల్లు, బెలుగుప్ప తదితర పోలీస్ స్టేషన్‌లకు చెందిన సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రథోత్సవ సమయానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. రథోత్సవం ఎలాంటి అవాంతరాలు లేకుండా నూతనంగా ఏర్పాటు చేసిన బీటీ (తారు) రోడ్డులో సాగి దిగ్విజయం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు



ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను తీసుకువస్తున్న దృశ్యం



ప్రత్యేక పూజలందుకున్న శ్రీ లక్ష్మినరసింహా స్వామి మూల విరాట్



శ్రీవారి దర్శనం కోసం ప్రధానాలయం ముందు బారులుతీరిన భక్తులు



శ్రీవారిని దర్శించుకొంటున్న జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు

# జగనన్నకు చెబుదాం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతిఫిర్యాదుకు నాణ్యమైన పరిష్కారం

**( మొదటి పేజీ తరువాయి )** రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా కె.వి.ఎన్.చక్రధర్ బాబు జిల్లాకు రావడం జరిగిందని, స్పందనపై వివిధశాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. ఆయా శాఖల వారీగా గ్రీవెన్స్ ఎలా పరిష్కారం చూపించాలి? సిఎంఒ కార్యాలయం నుండి ఏం ఆశిస్తున్నారో ఆయనకు తెలియజేవచ్చన్నారు. స్పందన గ్రీవెన్స్‌లను సిఎంఓ కార్యాలయం నుండే మానిటరింగ్ చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి నుండి ఏదైతే ఆశిస్తున్నారో? అది ఖచ్చితంగా సాధిస్తామన్నారు. జిల్లాలో ఏ శాఖ నుండి అత్యధిక పిటిషన్లు వస్తున్నాయో గుర్తించి డేటా తయారు చేసిపిటిషన్లకు పరిష్కారం చూపిస్తున్నామని, గత ఆరు నెలలుగా స్పందన గ్రీవెన్స్‌లపై చేసిన సమీక్ష వల్ల జిల్లా బలోపేతమైందన్నారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి ఎలాంటి సమస్య పరిష్కారానికైనా 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చుని, సచివాలయ స్థాయిలో పిటిషన్లకు పరిష్కారం చూపకపోయినా జిల్లా స్థాయిలో జరిగే స్పందన కార్యక్రామనికి వచ్చి పిటిషన్లు అందజేయవచ్చునని, ఎవరైనా రాలేని పరిస్థితుల్లో ఉంటే 1902 టోల్‌ఫ్రీకి ఫోన్ చేయవచ్చున్నారు. జగనన్నకు చెబుదాంకార్యక్రమం క్రింద నిజాయితీ గల గ్రీవెన్స్‌లకు తగిన పరిష్కారంఉంటుందని, జిల్లా యంత్రాంగం తరఫున చేస్తున్న స్పందన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. స్పందనపై సమీక్షి నిర్వహించి సలహాలు అందించిన జగనన్నకు చెబుదాం జిల్లా స్పెషల్ ఆఫీసర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబుకి జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూనుండి గ్రీవెన్స్ వస్తుంటాయని, జాయింట్ కలెక్టర్ వాటిపై వ్యక్తి గతంగా పర్యవేక్షణ చేస్తుంటారని, రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింతగా ముందుకు తీసుకెళామని తెలిపారు. జిల్లా ఎస్‌పి మాధవ రెడ్డి మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద స్పందనపై మరింత దృష్టి పెడుతున్నామని, గ్రీవెన్స్‌కు నాణ్యత కలిగిన పరిష్కారం అందించే మెకానిజంపై వ్యక్తిగతంగా మానిటర్ చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌లో గ్రీవెన్స్ తీసుకొనబడుతోందని, గడువు లోగా త్వరితగతిన గ్రీవెన్స్ పరిష్కరించేలా మెకానిజాన్ని పోలీస్ శాఖలో పెంపొందించుకున్నామన్నారు. జిల్లాలోని సర్కిల్ స్థాయిలో సబ్‌డివిజన్ స్థాయిలో గ్రీవెన్స్ నాణ్యతగా పరిష్కరించారా? లేదా? అనేది మానిటర్‌చేస్తున్నారా? లేదా? పిఎంయూలను జిల్లా సబ్ డివిజన్ సర్కిల్ స్థాయిలో నియమించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ పరిధిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. తమకు వచ్చిన గ్రీవెన్స్ ఎంత త్వరగా అయితే అంత త్వరగా పరిష్కరించేలా చూసి అర్జీదారులకు సంతృప్తి కలిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.